Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 317
పేజీలు : 3
శనివారం 20.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

- పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**టి మీడియా, జూన్ 19, డిల్లీ బ్యూరో :** జూన్ 21న జరగనున్న నీట్? రీ-ఎగ్జామ్?కు లైన్? క్లియర్? అయ్యింది. ఈ పరీక్ష నిలిపివేయాలనే పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో నీట్ రీ-ఎగ్జామ్ జూన్ 21న యథాతథంగా జరగనుంది. నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహణపై కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సంబంధిత పిటిషన్లను అత్యవసరంగా విచారించలేమని స్పష్టం చేసింది. లీకేజీ రూమర్ల వల్ల విద్యార్థులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని కోర్టుకు న్యాయవాదులు తెలిపారు. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లోనూ సమస్యలున్నాయని చెప్పారు. అయితే సుప్రీంకోర్టు ధర్మాసనం ఆ వాదనలను తోసిపుచ్చింది.



# డ్రగ్స్ రహిత తెలంగాణ






- సీఎం రేవంత్ రెడ్డి
- 15 వేల మందితో ప్రతిజ్ఞ
- గవర్నర్‌తో కలిసి యంగ్ ఇండియా కిట్లు పంపిణీ



**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో :** పదేళ్లలో విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ప్రభుత్వ, గురుకుల విద్యార్థులకు యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా 15 వేల మంది విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. యంగ్ ఇండియా ఎడ్యుకేషన్? కిట్ల పంపిణీని ప్రశంసించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

### సామూహిక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్

హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రతిష్ఠాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ చేశారు. గురుకుల విద్యార్థులకు 22 వస్తువులు, వసతి గృహ విద్యార్థులకు 10 వస్తువులు, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో కూడిన కిట్లు అందించారు. పాఠశాలలు, కళాశాలలను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలనే సమున్నత లక్ష్యంతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా 15 వేల మంది విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. విద్యార్థుల అవసరాలు తీర్చేలా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్స్ ఉన్నాయని తెలిపారు. మంచి పని అందరూ స్వాగతించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు.ప్రధాని స్ఫూర్తితో డ్రగ్స్ కట్టడి కోసం ఒక గవర్నర్‌గా హిమచల్‌ప్రదేశ్‌లో కార్యక్రమాలు చేపట్టాను. ఇక్కడ ముఖ్యమంత్రితో కలిసి డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరి భాగస్వామ్యంతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. ప్రత్యేక విద్యార్థులకు రూ.1505 తో కిట్, గురుకుల విద్యార్థులకు రూ.3 వేలతో కిట్ ఇస్తున్నట్లు చెప్పారు. కిట్‌లో పుస్తకాలు, యూనిఫాం వంటి సామగ్రి ఉన్నాయి. ఇది కేవలం సామగ్రి పంపిణీ కార్యక్రమం కాదు. సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, మంచి విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, నిబద్ధతకు ఇది నిదర్శనం" - శివప్రతాప్ శుక్లా, గవర్నర్

### విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నాం

పదేళ్ల బీఆర్‌ఎస్? పాలనలో విద్యా శాఖ విధ్వంసమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచామని గురుకుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడనే ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా విద్యారంగాన్ని చక్కదిద్దేందుకు కృషి చేస్తున్నారని స్పష్టంచేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులను సత్కరించి, గవర్నర్, సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.



## సోమవారం విచారణకు రండి

- అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు నోటీసులు

**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్? సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లుఅర్జున్?కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుకావాలని పేర్కొంది. ఈ కేసులో అల్లు అర్జున్?నూ౹ా11 గా చిక్కడపల్లి పోలీసులు చేర్చారు. ఈ కేసులో ౹ా1 నుంచి౹ా10 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యానికి సంబంధించిన వారు నిందితులుగా ఉన్నారు.

### అసలు ఏం జరిగింది

2024 డిసెంబర్ 4న పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందారు. ఆమె కుమారుడు శ్రీతేజకు తీవ్రగాయాలయ్యాయి. ఈ తొక్కిసలాట ఘటనలో 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు ఛార్జ్?షీట్? దాఖలు చేశారు. ఇప్పటి వరకు 19 మంది నిందితులకు నాంపల్లి కోర్టు సమన్లు ఇచ్చింది. నిందితుల వ్యక్తి గత హాజరు తరువాత కేసులో నాంపల్లి కోర్టు ట్రయల్ ప్రారంభించనుంది.

## రాయలసీమ నేలలో పసిడి భాండాగారం..

- వెలికితీతకు రంగం సిద్ధం



**టి మీడియా, జూన్ 19, కర్నూలు:** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశ గోల్డ్ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో దేశంలోనే తొలి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమైంది.స్వాతంత్ర్యం తర్వాత ప్రైవేట్ రంగంలో ఏర్పాటు అవుతున్న అతిపెద్ద బంగారు గనిగా ఈ ప్రాజెక్టు ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.దాదాపు 598 హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 13.1 టన్నుల బంగారు నిల్వలు గుర్తించారు. ప్రస్తుతం సుమారు 13 వేల కిలోల బంగారం ఉన్నట్లు ధృవీకరించగా, మొత్తం లీజు ప్రాంతంలో 50 వేల కిలోల వరకు బంగారం ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. జూన్ నెల 24వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారు.గనిలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ విధానంలో తవ్వకాలు చేపట్టనున్నారు. టన్ను మట్టిని శుద్ధి చేస్తే సగటున ఒక గ్రాము బంగారం లభించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఆధునిక క్రషింగ్, కార్బన్-ఇన్-లీచ్ టెక్నాలజీ ద్వారా ఖనిజాన్ని శుద్ధి చేసి బంగారాన్ని వెలికితీయనున్నారు.ప్రస్తుతం భారత్ ప్రతి ఏడాది 800 టన్నులకుపైగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో జొన్నగిరి ప్రాజెక్టు దేశీయ బంగారం ఉత్పత్తికి కొత్త ఊపు ఇవ్వనుంది. ప్రారంభ దశలోనే ఏడాదికి 750 నుంచి 1000 కిలోల వరకు బంగారం ఉత్పత్తి చేసే సామర్థ్యం ఈ గనికి ఉందని అంచనా. రాబోయే 15 సంవత్సరాల పాటు ఉత్పత్తి కొనసాగనుంది.జొన్నగిరి విజయంతో రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు గోల్డ్ బ్లాక్‌లను వేలానికి తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గోల్డ్ మైనింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని ప్రధాన గోల్డ్ మైనింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఒకప్పుడు వజ్రాల గనులతో గుర్తింపు పొందిన రాయలసీమ.. ఇప్పుడు బంగారు గనులతో మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల రాష్ట్రంగానే కాదు... దేశ బంగారు భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే అవకాశం కనిపిస్తోంది.

## అప్పు చేసి మరీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- చివరి బిల్లు కోసం పడిగాపులు

**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో :** సొంతింటి కల ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అలా వారి కలను నెరవేర్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట వారికి ఆర్థికంగా తోడుగా నిలిచింది. ఆ భరోసాతో రాష్ట్రంలో ఎంతోమంది ఇళ్లను నిర్మించుకున్నారు. విడతల వారీగా నాలుగుసార్లు లబ్ధిదారులకు డబ్బులు అందిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఆ నమ్మకంతో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. అయితే నాలుగు విడతల్లో మూడు విడతలు క్రమంగా నిధులు విడుదలైనప్పటికీ నాలుగో విడతలో బిల్లులకు జాప్యం జరుగుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ సమస్య పట్టణాల్లో కంటే పల్లెల్లోనే అధికంగా ఉందని తెలుస్తోంది.

### ప్రత్యేకంగా కార్యాలయాల ఏర్పాటు

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించటంతో లబ్ధిదారులకు అందుబాటులో ఉండేందుకు గృహ నిర్మాణ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాల్లో డీఈఈ, ఏఈలను నియమించారు. వీరు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పరిష్కరించేందుకు ఉన్నారు. వీరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను తరచూ పరిశీలిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే వారికి అవసరమైన బిల్లులను నమోదు చేస్తున్నారు. వాటిని ప్రభుత్వానికి పంపిస్తూ విడతల వారీగా బిల్లులు సకాలంలో అందేలా చేస్తున్నారు.



### విడతల వారీగా నిధులు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తామని ప్రకటించింది. అయితే ఇది విడతల వారీగా విడుదల చేస్తామని తెలిపింది. ఆ మేరకు చూసుకుంటే మొదట పునాది పూర్తయితే రూ.లక్ష, లెంటల్? తర్వాత మరో రూ.లక్ష లబ్ధిదారులకు ఇస్తామని చెప్పింది. అలాగే స్లాబ్? పూర్తయ్యాక రూ.1.40 లక్షలు, ఇక ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయ్యాక మిగతా రూ.1.60 లక్షలు చెల్లిస్తుంది.

### అప్పు చేసి మరీ ఇళ్ల నిర్మాణం

విడతల వారీగా వచ్చిన డబ్బులతో ఇప్పటికే కొంత మంది ఇంటి నిర్మాణాన్ని కొంతమేర పూర్తి చేసుకున్నారు. ఎలాగో నాలుగో విడత నిధులు వస్తాయని అనుకుని లబ్ధిదారులు అప్పు చేసి మరీ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారు. కొంతమంది గృహ ప్రవేశాలు కూడా చేసుకున్నారు. కానీ నెలలు గడిచిపోతున్నా నాలుగో విడత పడాల్సిన నిధుల విషయంలో జాప్యం ఏర్పడుతుంది. ఇప్పటికే ముడి సరకుల ధర పెరగటంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పు చేసి మరీ నిర్మాణం పూర్తిచేసినా చివరి బిల్లుకు పడిగాపులు తప్పడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

### ఇబ్బంది లేకుండా చూస్తున్నాం

'ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వారికి చివరి బిల్లు చెల్లింపులో గ్రామాల్లోనే కొంతవరకు ఆలస్యమవుతోంది. పురపాలికల్లో ఎలాంటి ఇబ్బంది లేదు. వీలైనంత త్వరలో సమస్య పరిష్కారమవుతుంది. అందరికీ సకాలంలో బిల్లులు అందించేందుకు కృషి చేస్తున్నాం' అని డీఈ, గృహ నిర్మాణ శాఖ అధికారి ప్రభు తెలిపారు

## టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

3లో..

## ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు

- పనిచేయని పదుల మంది పేర్లు నమోదు.



**టి మీడియా , జూన్ 19, తుంగతుర్తి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా పేద ప్రజల ప్రయోజనాల దృష్ట 100 రోజులు ఉపాధి పనులు కల్పించి, ఆర్థికంగా కుటుంబాలను బలోపేతం చేయాలని లక్ష్యముతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రామన్నగూడెం తండా గ్రామపంచాయతీలో పనులు కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన మేటు, ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు రమేష్ నాయక్ 40 రోజుల నుండి 120 మందికి పనులు నిర్వర్తించగా 80 మంది మాత్రమే పనులు కల్పించారు.మిగతా 40 మందికి పనులు చేయగా, వర్క్ షీట్లో డిలీట్ అయింది అని చెప్పి, బిల్లులు కొట్టకపోగా డబ్బులు రాలేదు అని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా తండాకు చెందిన సుమారు 40 మంది గిరిజనులు హైదరాబాదులో పొట్టకూటి కోసం వెళ్లగా, వారు ఇక్కడికి వచ్చి పనులు చేయకున్నా, ఫోన్లో వీడియో కాల్ చేసి, ఫేస్ రికగ్ని చేసుకొని సదరు రమేష్ నాయక్ హాజరు చేస్తున్నట్లు పలువురు ఆరోపించారు. దీనితో ప్రభుత్వ సొమ్ము వేలాది రూపాయలు నష్టం వాటిల్లుతున్నది. మండలంలో ఏ ఒక్క అధికారి కూడా కనీసం పర్యవేక్షణ చేయనట్లు కూలీలు వాపోతున్నారు. కావున జిల్లా కలెక్టర్ తక్షణమే జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో జిల్లా అధికారులతో విచారణ జరిపి, ఉపాధి కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ నాయక్ వివరణ.

గడిచిన 40 రోజుల నుండి రామన్న గూడెం గ్రామపంచాయతీ శివారులో గల చెరువు కట్టవద్ద, 120 మంది కూలీలు పనులు చేస్తున్నారు. వీరిలో 40 మంది పనులు చేసినప్పటికీ వర్క్ పనులు డిలీట్ అయ్యాయి. తిరిగి వారికి మండల అధికారుల ద్వారా, బిల్లులు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము. హైదరాబాదులో పనిచేయని 4గురు మాత్రం, పనిచేయకున్నా పని కల్పించినట్లు, హాజరు వేశాను. ఇది ఒకటే తప్పు చేశాను. గత కొంతకాలంగా జీతం లేకుండా పనిచేస్తున్నట్లు రమేష్ నాయక్ పేర్కొన్నారు..

# గీతదాటుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

- **కట్టడి చేయకుంటే కష్టమే**



**టి మీడియా, జూన్ 19, అమరావతి:** గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యమైంది. నాడు 151 మంది ఎమ్మెల్యేలలో సగానికి పైగా నేతలు అక్రమాలకు, దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి నియోజకవర్గాల్లో తామే సామంతులుగా చలామణి అయ్యారు. భూ రిజిస్ట్రేషన్, కన్వర్షన్, లేఅవుట్లు, అపార్ట్‌మెంట్ నిర్మాణాల వరకు ప్రతిదానికీ ఎమ్మెల్యేల అనుమతి తప్పనిసరైంది. ఎమ్మెల్యేల బంధువులు, అనుచరగణం మినీ సామంత రాజుల్లా మారి వనరులను పంచుకుని అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. నాడు ఉత్తరాంధ్ర వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి కనుసన్నల్లో విశాఖలో వేల కోట్ల రూపాయల ప్రభుత్వ, ప్రైవేటు భూములు బినామీల చేతుల్లోకి వెళ్లాయి.

అక్రమాలను ప్రశ్నించిన వారిపై 22(ఎ) నిషేధిత జాబితా అస్త్రాన్ని ప్రయోగించి భూములను లాక్కున్నారు. నాడు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు పెట్టారు. రేపల్లెలో అమర్నాథ్‌గౌడ్ సజీవదహనం, దళిత డాక్టర్ సుధాకర్ వేధింపుల ఘటనలపై అప్పటి ప్రభుత్వం స్పందించలేదు. అంతేకాకుండా, కమీషన్ల వేధింపుల భరించలేక పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూడటానికే భయపడ్డారు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలకు నిర్బంధం నుండి స్వేచ్ఛ లభించింది. వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో భూములకు భద్రత దొరకడమే కాక, వారంలో ఒకరోజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేలా విధిగా నిబంధనలు అమలు చేస్తున్నారు.

పాత ఒరవడే కొనసాగింపు : ప్రస్తుత ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యమున్నా కూటమిలోని దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు పాత వైఎస్సార్సీపీ ఒరవడినే కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. వైఎస్సార్సీపీ నుంచి కూటమిలోకి వచ్చిన కొందరు నేతలు తమతో పాటు ఆ అరాచక సంస్కృతినీ మోసుకొచ్చారు. విశాఖలో మద్యం సిండికేట్ నడపడం, ప్రైవేట్ బస్సుల నుంచి పార్కింగ్ ఫీజులు వసూలు చేయడం, అటవీ సిబ్బందిపై దాడి, చికెన్ షాపుల నుంచి మామూళ్లు, ఎస్పీ ఆఫీస్ బాత్‌రూమ్‌లో ఎమ్మెల్యే నిర్బంధం వంటి ఘటనలు కూటమి ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయి.

దారి తప్పుతున్న ఎమ్మెల్యేల సంఖ్య తక్కువే అయినా, దీనిని ఇప్పుడే నియంత్రించకపోతే ఇతరులకూ పాకే ప్రమాదముంది. కూటమి ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలుగుతారనే ప్రజల నమ్మకం నిలబడాలంటే గీత దాటే నేతలపై అగ్రనాయకత్వం కఠినంగా వ్యవహరించాలి. ఇకనైనా ఉపేక్షించేది లేదనే బలమైన సందేశాన్ని ఇస్తూ ప్రజాసమస్యల పరిష్కారం, నియోజకవర్గాల అభివృద్ధిపైనే ఎమ్మెల్యేలు దృష్టి పెట్టేలా చేయాలి. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కూటమిలోని మిత్రపక్షాల అగ్రనేతలు చొరవ చూపాలి.

సొంత నేతలైనా శిక్షించాలి : 2024 ఎన్నికల్లో ఐదేళ్ల వైఎస్సార్సీపీ అరాచక పాలనను అంతమొందించి ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించింది కేవలం అధికారం మార్చడానికి కాదు, వ్యవస్థలో మార్పు కోసమే. ప్రజా తీర్పును తృణీకరిస్తూ ఎవరైనా పాత పద్ధతులకే ప్రాధాన్యమిస్తే రేపు ప్రజల నుంచి అదే స్థాయి తిరస్కరణ తప్పదనే విషయాన్ని గీత దాటుతున్న నేతలు గుర్తించుకోవాలి. ఏపీ భవిష్యత్తుకు రానున్న నాలుగేళ్లు ఎంతో కీలకం. కొద్దిమంది ఎమ్మెల్యేల స్వార్థ బుద్ధి వల్ల కూటమి ప్రభుత్వం సాధిస్తున్న మంచి పేరు గంగపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అగ్రనాయకత్వంపై ఉంది. తప్పు చేసిన వారు సొంత నేతలైనా సరే కఠినంగా శిక్షించినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన 'సుపరిపాలన' సాధ్యమవుతుంది, ప్రజల్లోనూ ప్రభుత్వంపై నిండైన భరోసా నిలుస్తుందన్నది బహిరంగ సత్యం.

# రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్.

- **కాంగ్రెస్‌కు షాక్**



**టి మీడియా, జూన్ 19, డిల్లీ బ్యూరో:** ఝార్ఖండ్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. రెండు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఒక చోట కూటమిలోని జేఎంఎం (ఝార్ఖండ్ ముక్తి మోర్చా) అభ్యర్థి బైద్యనాథ్ రామ్ గెలుపొందగా మరోచోట ఎన్‌డీఏ మద్దతు ఇచ్చిన స్వతంత్ర అభ్యర్థి పరిమల్ నాథ్వానీ విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి ప్రణవ్ ఝా ఓడిపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీలో మహాగఠ్‌బంధన్‌కు తగినంతగా సంఖ్యా బలం ఉన్నప్పటికీ జేఎంఎం మిత్రపక్షం, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పరిమల్ నాథ్వానీ 28 ఓట్లు సాధించగా, ప్రణవ్ ఝాకు 20 ఓట్లు పడ్డాయి. మరో స్థానంలో బైద్యనాథ్ 30 ఓట్లు సాధించి గెలుపొందారు.

ఇక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నేతలు, తమ ఓటమికి మిత్రపక్షాలపై ఆర్జేడీ (రాష్ట్రీయ జనతా దళ్), సీపీఐ సహకరించకపోవడమే కారణమని ఆరోపించారు. జేఎంఎం ఎమ్మెల్యేలు అంతా మద్దతు ఇచ్చినా ఓడిపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. మిత్రపక్షాల్లో అంతర్గత విభేదాల కారణంగానే క్రాస్ ఓటింగ్ జరిగినట్లు భావిస్తున్నారు. ఫలితాల అనంతరం ఝార్ఖండ్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంఛార్జ్ కే. రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమిలో సంఖ్యా బలం ఉన్నా క్రాస్ ఓటింగ్ జరిగిందని అన్నారు. 'మాకు ఝార్ఖండ్ ముక్తి మోర్చా ఎమ్మెల్యేల నుంచి పూర్తి మద్దతు లభించింది. కానీ కూటమిలోని రాష్ట్రీయ జనతా దళ్ , లెఫ్ట్ పార్టీలు మాకు తీవ్రంగా ద్రోహం చేశాయి. వారు మా అభ్యర్థికి ఓటు వేయకపోవడం వల్లే ప్రణవ్ ఝా ఓటమి చెందాల్సి వచ్చింది.' అని ఆరోపణలు చేశారు.


మరోవైపు ఓటమిని అంగీకరించిన ప్రణవ్ ఝా, ఎన్నికల్లో గెలుపొందిన బైద్యనాథ్ రామ్, పరిమల్ నాథ్వానీలకు అభినందనలు తెలిపారు. వారు ఝార్ఖండ్ అభివృద్ధి కోసం పనిచేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో రాజ్యసభకు నాలుగోసారి (ఝార్ఖండ్ నుంచి మూడోసారి) ఎన్నికవడం తనకు గర్వకారణమన నాథ్వానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాజ్యసభ సభ్యుడిగా నాల్గవసారి సేవలు అందించే అవకాశం రావడం పట్ల కృతజ్ఞతతో ఉన్నాను. 2008లో నా పార్లమెంట్ ప్రయాణం ప్రారంభమైన ఝార్ఖండ్ గడ్డ నుంచే మళ్లీ గెలవడం ఎంతో గర్వంగా ఉంది. నాకు మద్దతుగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్, ఎన్‌డీఏ కూటమికి నా ధన్యవాదాలు. జోహార్ ఝార్ఖండ్' అని పేర్కొన్నారు.రాహుల్‌ను తీవ్రంగా విమర్శించిన బీజేపీ

ఝార్ఖండ్ పోల్ ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ టార్గెట్‌గా బీజేపీ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఈ ఓటమిది కాంగ్రెస్‌ది మాత్రమే కాదని, రాహుల్ గాంధీ నాయకత్వానిది అని ఎద్దేవా చేశారు బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా. 'గెలవాల్సిన సీటును కూడా కాంగ్రెస్ చేజేతులా పోగొట్టుకుంది. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ఇండియా కూటమిలోని మిత్ర పక్షాలు కూడా అంగీకరించడం లేదనేందుకు ఈ క్రాస్ ఓటింగే నిదర్శనం. జేఎంఎం గెలిచింది కానీ కాంగ్రెస్ మాత్రం ఓడిపోయింది. ఎందుకంటే =జీఐ, లెఫ్ట్ పార్టీలు రాహుల్ బలపర్చిన అభ్యర్థిపై తిరుగుబాటు చేశాయి' అని పూనావాలా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల ఇండియా కూటమి సమావేశంలో సమాజ్‌వాదీ పార్టీ సహా తృణమూల్ కాంగ్రెస్, ఆప్, డీఎంకే, లెఫ్ట్ పార్టీలు రాహుల్ గాంధీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశాయని, ఇప్పుడు ఇలా ఝార్ఖండ్ ఎన్నికల ఫలితం ద్వారా మిత్ర పక్షాలే రాహుల్ గాంధీకి తన స్థానం ఏంటో అర్థమయ్యేలా చేశాయని పూనావాలా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# సర్వే, దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- **ప్రిన్సిపల్ సెక్రటరీ**

**డి.ఎస్. లోకేష్ కుమార్**



**టి మీడియా, జూన్ 19, హైదరాబాద్ బ్యూరో:** భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా పురోగతిని పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడీఓసీ కాలనీలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. జిల్లాలో భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, రీ-సర్వే, నక్షా కార్యక్రమాల పురోగతిపై వివరాలను రాష్ట్ర అధికారులకు నివేదించారు. ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసరావు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం కు విశేష స్పందన

# పెరిగిన విద్యార్థుల ప్రవేశాలు



**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉదయం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన వస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గతేడాది నుంచే ఉచిత అల్పాహార పథకం అమలు చేస్తుండటంతో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గతంలో తినకుండా బడికి వచ్చి ఇబ్బంది పడేవాళ్లమంటున్న విద్యార్థులు ప్రస్తుతం చదువుపై దృష్టి సారించినట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారుల మొహల్లో ఆనందం : ప్రభుత్వ బడుల్లో చదివే చిన్నారుల్లో ఎంతో మంది చిన్నారులు ఏమి తినకుండానే బడికి వచ్చేవారు. మధ్యాహ్నం అయ్యే వరకు ఆకలితో పాఠాలపై శ్రద్ధపెట్టేవారు కాదు. మరికొంత మంది ఇంట్లో తిని వచ్చినా సరైన పౌష్టికాహారం అందేది కాదు. చిన్నారులకు మనమిచ్చే ఆస్తి కేవలం విద్యేనని పదే పదే చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఉచితంగా అల్పాహారం అందిస్తున్నారు. పోషకాలతో కూడిన టిఫిన్ అందిస్తుండటంతో చిన్నారుల్లో మొహల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

"కొడంగల్?లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులకు అలాగే బీద విద్యార్థులు ఉదయం బడికి సమయానికి రాకపోవటం, ఒకవేళ వచ్చిన తినకుండా వచ్చేవారు. అందువల్ల చాలా సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రస్తుతం బ్రేక్?ఫాక్ట్? పెట్టటం వల్ల పిల్లలకు ఆకలి లేకుండా సమయానికి తరగతికి హాజరు అవుతున్నారు. అలాగే తరగతిలో చురుకుగా ఉంటున్నారు" - రాంరెడ్డి, ఎమ్ఈఓ

6174 మంది విద్యార్థులకి అల్పహారం : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లో గతేడాది నుంచే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. ఈ ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటించిన సర్కార్? నారాయణపేట, పరిగి, తాండూరు నియోజకవర్గాలకు విస్తరించింది. కొడంగల్‌లోని కేంద్రీకృత వంటశాలలో హారేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం తయారు చేసి 690 పాఠశాలల్లోని 6174 మంది విద్యార్థులకి అందిస్తున్నారు. రోజుకు ఒక వెరైటీతో పాటు చిరుధాన్యాలను అల్పాహారంలో భాగం చేశారు. సమయానికి హాజరుకావాలనే ఉద్దేశంతో గతంలో తినకుండానే బడికి వచ్చి ఇబ్బంది పడేవారమన్న చిన్నారులు ప్రస్తుతం ఆకలి బాధ లేకుండా చదువుకుంటున్నామని సంతోషం వ్యక్తం చెబుతున్నారు.

"తరగతికి సమయానికి హాజరుకావాలని పొద్దున ఏం తినకుండా వచ్చేవాళ్లం. ఇప్పుడు మాకు రోజు టిఫిన్లు టైంకు అందుతున్నాయి. ఇడ్లీ, మిల్లెట్? ఇడ్లీ, పొంగల్?, దోశ, పూరి, బొండా పెడుతున్నారు. రోజు సమయానికి పాలు, టిఫిన్? తింటున్నాం. చాలా ఆనందంగా ఉంది, నాది నాగిరెడ్డిపల్లి. అక్కడ నుంచి కొడంగల్?కు పది కిలోమీటర్లు ఉంటుంది. అక్కడ నుంచి తినకుండా వచ్చేది. ఒక్కోసారి కళ్లు తిరిగి పడిపోయేది. కానీ ఇప్పుడు స్కూల్?లోనే టిఫిన్ పెట్టించడం సంతోషంగా ఉంది" - విద్యార్థి

వారానికి 3 రోజుల చొప్పున పాలు, గుడ్లు, రాగి జావ : ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకంతో చిన్నారుల హాజరు శాతం పెరిగిందని కొడంగల్ మండల విద్యాధికారి రాంరెడ్డి తెలిపారు. గతంతో పోలిస్తే సుమారు 600 నుంచి 700 మంది ప్రవేశాలు పెరిగినట్లు వివరించారు. ఈ ఏడాది ఇంకో 400 వరకు అడ్మిషన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు ప్రోటీన్స్, కార్బొహైడ్రేట్స్, విటమిన్లు అందేలా వారానికి 3 రోజుల చొప్పున పాలు, గుడ్లు, రాగి జావ అందిస్తున్నట్లు చెప్పారు. అల్పాహార పథకంతో పౌష్టికాహార లోపం తగ్గడం సహా ఒకే చోట తినడం వల్ల ఐకమత్యం, సామాజిక సమతుల్యత పెరుగుతోంది. ఈ పథకాన్ని దశలవారీగా తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం విస్తరించనుంది.

# ఫిన్లాండ్‌లో తెలంగాణ విద్యార్థి అదృశ్యం

- **45 రోజులైనా తెలియని ఆచూకీ**



**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో :** విదేశాల్లో చదువుతున్న మన తెలుగు విద్యార్థుల అదృశ్యం కేసులు, మరణ వార్తలు ఇటీవలి కాలంలో ఎక్కువగా వింటున్నాం. ఉన్నత చదువుల కోసమని అక్కడకు వెళ్లి చివరకు అనుమానాస్పదంగా ప్రాణాలు కోల్పోతున్నారు. వారికి దూరంగా ఉంటున్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారు. తాజాగా బీటెక్? చదవటానికి ఫిన్లాండ్?కు వెళ్లిన ఓ తెలంగాణ విద్యార్థి అదృశ్యమయ్యాడు. అతను కనపడకుండా పోయి 45 రోజులు గడుస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం తెలియడం లేదు. దాంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే,

**ఉన్నత చదువుల కోసం 2025లో ఫిన్లాండ్?కు?**

హైదరాబాద్? వనస్థలిపురంలోని వైదేహి నగర్?కు చెందిన మణిదీప్? రెడ్డి ఉన్నత చదువుల కోసమని 2025లో ఫిన్లాండ్?కు వెళ్లాడు. అక్కడ లాతీ పట్టణంలోని ఎల్?యూటీ యూనివర్సిటీలో బీటెక్? మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత నెల 1 నుంచి కుటుంబ సభ్యుల ఫోన్?కు స్పందించకపోవటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. అనుమానం వచ్చి ఫిన్లాండ్‌లోని స్నేహితులు, తెలిసిన వారిని రూమ్‌కు, కాలేజీకి పంపించారు. అక్కడ ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో లాతి పట్టణంలో అదృశ్యం కేసు నమోదు చేయించారు.అయినా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు. తమ కుమారుడి ఆచూకీ కోసం తల్లిదండ్రులు బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి సహాయం కోరారు. విద్యార్థి అదృశ్యం అయ్యి 45 రోజులు గడుస్తుంది. కానీ ఫిన్లాండ్ అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమాచారం కేంద్రం వద్దకు వెళ్లినా తమకు ఎలాంటి సమాచారం అందటం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**హైకోర్టులో పిటిషన్?**

తమ కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదంటూ తల్లిదండ్రులు జి.మర్లత, ముత్యంరెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత బుధవారం ఈ పిటిషన్? బెంచ్?కు వచ్చింది. విచారణ చేపట్టిన హైకోర్టు విద్యార్థి అదృశ్యంపై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. అలాగే అదృశ్యంపై ఇచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు వివరించాలంటూ కేంద్రం, ఫిన్లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం, తెలంగాణ పోలీసులు తదితరులకు నోటీసులు జారీ చేసింది. ఈ విషయంపై కేంద్రం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, పోలీసులు కేసు నమోదు చేశారని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు దర్యాప్తుపై తదుపరి వివరాలను సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ఇప్పటికైనా ప్రభుత్వాలు, అధికారులు చొరవ తీసుకొని తమ కుమారుడి ఆచూకీ కనుగొని క్షేమంగా ఇంటికి తీసుకురావాలని మణిదీప్ రెడ్డి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# పల్నాడు రైతులకు శుభవార్త..

- **వరికపుడిసెల ప్రాజెక్టుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**



**టి మీడియా, జూన్ 19,పల్నాడు** :మెట్ట ప్రాంతాల సాగునీటి కల సాకారమయ్యే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పల్నాడు రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వరికపుడిసెల ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ నెట్‌వర్క్ పనులను వేగవంతం చేస్తూ నేడు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ప్రాజెక్టు పరిధిలోని భూసేకరణ పనులకు రూ. 63.14 కోట్లు నిధులు తక్షణమే కేటాయించిన ప్రభుత్వం. వీలైనంత త్వరగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు.మారనున్న 4 మండలాల రూపురేఖలు: వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల్లో పైప్‌లైన్ ద్వారా సాగునీటి సరఫరా. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. పల్నాడు జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే వరకు విశ్రమించం. పల్నాడు రైతుల జీవనాడి వరికపుడిసెల ప్రాజెక్టును నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, జూన్ 19 ,పెబ్బేరు** :పెబ్బేరు పట్టణంలోని సు భాష్ చౌరస్తాలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వ ా ట్లా డ ు త ూ అ న వ ా న త ల ు తొ ల గి పో వా ల ని అనుక్షణం పోరాడే వ్యక్తి రాహుల్ గాంధీ అని పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ కౌన్సిలర్లు జములమ్మ భాగ్యలక్ష్మి శివ పర్వీన్ షకీల్ శివ సాయి తాటికొండ కృష్ణ మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్ వెంకటేష్ సాగర్ కాంగ్రెస్ పార్టీ అన్ని వార్డుల ఇన్ ఛార్జ్ లు పట్టణ మండల నాయకులు యూత్ కాంగ్రెస్ సభ్యులు అందరూ పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసారు.



# విద్య, వైద్యానికి మంత్రి శ్రీధర్ బాబు పెద్దపీట

**పాఠశాలలో నూతన నిర్మాణ లకు భూమి పూజ**

**టి మీడియా , జూన్ 19,రామగిరి:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నూతన నిర్మాణ పనుల కొరకు ఆయన గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.

### 20 లక్షల నిధులు మంజూరు

ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ, బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని రూ. 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని తెలిపారు. గతంలోనే పాఠశాలల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణం, విద్యార్థుల కోసం అధునాతన మరుగుదొడ్లు, మూత్రశాలల ఏర్పాటుతో పాటు డిజిటల్ బోర్డులను సైతం మంత్రి సమకూర్చారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.



# రాముడి పేరుతో ఓట్లు.. కార్పొరేట్ల కోసం పాలన

**-మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి**

**టి మీడియా , జూన్ 19,గజ్వేల్:** శ్రీరాముడి పేరుతో ఓట్లు అడుగుతూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గజ్వేల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు పూల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, శ్రీరాముడిని కోట్లాది మంది భక్తితో ఆరాధిస్తారని, కానీ బీజేపీ మాత్రం ఆయన పేరును ఎన్నికల రాజకీయాలకు వినియోగిస్తోందని ఆరోపించారు.ప్రజల విశ్వాసాలను ఓట్లుగా మార్చుకోవడమే బీజేపీ రాజకీయ ఎజెండాగా మారిందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, యువత భవిష్యత్తు వంటి అంశాలను పక్కనపెట్టి భావోద్వేగ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తోందని, దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని నర్సారెడ్డి ఆరోపించారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యల కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని, దేశానికి ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించే నాయకత్వం అవసరమన్నారు.ఆంక్షా రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడంతో పాటు "నఫరత్ కే బజార్ మే మొహబ్బత్ కా దుకాన్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పూలు పంపిణీ చేశారు.

# టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు




- కేంద్ర ఆంక్షలు సమర్థింపు

**టి మీడియా, జూన్ 19, ఢిల్లీ బ్యూరో :** మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్?కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. నీట్ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్?పై కేంద్ర ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధాన్ని న్యాయస్థానం సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ యాప్ దాఖలు చేసిన పిటిషన్?పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తేజస్ కారియా ఈ మేరకు తీర్పు వెలువరించారు. నిషేధం విధించటం తీవ్రమైన చర్యేమీ కాదని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అసమానతలు కన్పించలేదని, కేంద్రం తీసుకున్న చర్య చాలా చిన్నదన్నారు. టెలిగ్రామ్ సేవలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించే అధికారం కేంద్రానికి ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు.ప్రవేశ పరీక్ష విధానంలో సమగ్రతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సమర్థనీయమే. ఇవి అత్యంత తక్కువ ఆంక్షలతో కూడుకున్నవే. టెలిగ్రామ్ యాక్సెస్‌ను నిరోధించే అధికారం కేంద్రానికి ఉంది. ఈ నిర్ణయం వెనుక ప్రభుత్వం వివరించిన కారణాలు సహేతుకంగానే ఉన్నందున తాత్కాలిక నిషేధం సమంజసమే అని భావిస్తున్నాం. అన్ని వాదనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితి దృష్ట్యా, అందించిన కారణాలు సరిపోతాయని, ప్రభుత్వం సెక్షన్ 69ఎలోని విధానాన్ని అనుసరించిందని భావిస్తున్నాం." అని ఢిల్లీ హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. కాగా, భారత సమాచార సాంకేతిక (ఐటీ) చట్టం, 2000లోని సెక్షన్ 69ఏ ప్రకారం జాతీయ భద్రత, ప్రజా శాంతిభద్రతలు, సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ఏదైనా ఆన్‌లైన్ సమాచారం, వెబ్‌సైట్లు లేదా అప్లికేషన్‌ల వినియోగాన్ని నిరోధించే అధికారాన్ని కేంద్రానికి కల్పిస్తుంది.

### జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో

నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో దానిని రద్దు చేసి జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్నారు. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని గ్రూపులు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం చెప్పింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపింది.అయితే, కేంద్రం విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకోవడం వివక్షాపూరితమైన ప్రవర్తన అని, ఆర్టికల్ 14 ఉల్లంఘన జరిగిందని పేర్కొంటూ టెలిగ్రామ్ కోర్టును ఆశ్రయించింది. చట్టవిరుద్ధమైన నీట్ కంటెంట్‌కు సంబంధించిన 900కు పైగా లింకులను తొలగించామని, ఉల్లంఘనలను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ టూల్స్, మాన్యువల్ మోడరేషన్‌ను కూడా ఉపయోగించామని కోర్టుకు చెప్పింది. దీనిపై న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టగా, ఈ యాప్‌పై కేంద్రం తీవ్ర ఆరోపణలు చేసింది. టెలిగ్రామ్ కొత్త డార్క్ వెబ్‌గా మారుతోందని, నేరగాళ్లకు సాధనంగా ఉందని తీవ్రంగా మండిపడింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు దీన్ని ఎక్కువగా వాడుతున్నారని కోర్టుకు చెప్పింది. జూన్ 21న జరగనున్న నీట్ రీ-ఎగ్జామ్ పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ చర్య అవసరమని చెప్పింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జూన్ 22 వరకు టెలిగ్రామ్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించామని తెలిపింది. అనంతరం దీనిపై ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం గురువారం తీర్పును రిజర్వ్ చేసి తాజాగా టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టేస్తూ తీర్పు వెలువరించింది.




# ఫీజుల దోపిడీని అరికట్టాలి

**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో ప్రైవేటు పాఠశాలల అడ్డగోలు ఫీజుల దోపిడీని అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ జనసమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎండి. ఖాదర్ పాష జిల్లా కలెక్టర్ ను కలిసి పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేస్తూ అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నాయి. దీ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.పాఠశాలల ఆవరణలో కమర్షియల్ గా పుస్తకాలు యూనిఫారాలు అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలి.జిల్లాలోని వేలాది మంది విద్యార్థుల తల్లిదండ్రుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడికి అడ్డుకట్ట వేసేలా విద్యాశాఖను ఆదేశించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాంతారామ్ నాయక్,రతన్ నాయక్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్

- కృతజ్ఞతలు తెలిపిన సీఎం రేవంత్



**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో:** బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతిని మంజూరు చేసింది. 83 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూముల్లో మూసీ ప్రాజెక్టుకు అనుమతిచ్చింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ.533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు ఓకే చెప్పింది. అయితే మరోచోట రూ.533 కోట్ల విలువైన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి షరతు విధించింది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్?నాథ్? సింగ్, భారత ఆర్మీకి ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూముల బదలాయింపు కీలక మైలు రాయి అని అభివర్ణించారు.

### ముమ్మరంగా భూసేకరణ ప్రక్రియ

మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అక్కడున్న రక్షణ భూములు ఇవ్వాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడుతున్నామని ఆయనకు వివరించారు. అందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కొద్దిరోజుల క్రితం కోరారు.

జాతీయ సమైక్యత, గాంధీ విలువలకు సంకేతంగా చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పరంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో మహాత్ముడి సిద్ధాంతాలను ప్రచారం చేసే విజ్ఞాన కేంద్రం, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మించనున్నారు. ఇందుకు రక్షణ శాఖ భూములు కూడా అవసరమైనందు వల్ల కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తాజాగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతి మంజూరు చేయడంతో పనులు ముందుకు సాగనున్నాయ. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు.

# అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు



**టి మీడియా , జూన్ 19,హైదరాబాద్:** డిసెంబర్ 2024లో చిక్కడపల్లిలోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి, ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ సోమవారం నాడు స్వయంగా కోర్టుకు హాజరుకావాలని నాంపల్లిలోని స్థానిక కోర్టు సమన్లు ??జారీ చేసింది. ఈ కేసులో అర్జున్ ా11గా ఉన్నారు. 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో బయటపడ్డాడు.ఆమె తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి 'పుష్ప-2' ప్రీమియర్ షోచూసేందుకు సంధ్య థియేటర్‌కు వెళ్లింది. 2025 జనవరి 5న, అదే కేసులో అర్జున్ చిక్కడపల్లి పోలీసుల ముందు హాజరయ్యారు. తనకు మంజూరైన బెయిల్‌లో భాగంగా, అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ముందు హాజరయ్యారు. ఈ కేసులో 19 మంది నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. 23 మందిపై ఇప్పటికే ఛార్జ్ షీట్ దాఖలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.




## సర్కారు బడుల్లో 'హౌస్‌ఫుల్' బోర్డులు

- సదుపాయాలను కల్పిస్తున్న పాఠశాలలు





**టి మీడియా , జూన్ 19, హైదరాబాద్ బ్యూరో :** 'మా పాఠశాలలో ప్రవేశాలు పూర్తయ్యాయి. ఇంకా వెయిటింగ్?లో వందల మంది పిల్లలున్నారు. ఎవరైనా పిల్లలు మానేస్తే చూద్దాం.' సాధారణంగా ఇలాంటి సంభాషణను కార్పొరేట్ స్కూల్స్?లో చూస్తుంటాం. కానీ కొన్ని ప్రభుత్వ బడులు చాలా డిమాండ్?ను ఎదుర్కొంటున్నారు. తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు వరుస కడుతుండటంతో అందరికీ సమాధానం చెప్పలేక పలు విద్యాసంస్థలు గేట్లకు 'హౌస్?ఫుల్? బోర్డులు' పెడుతున్నాయి. కార్పొరేట్? స్థాయి వసతులు, అధునాతనమైన ల్యాబ్?లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉన్న ఆదర్శ పాఠశాలలపై ఈటీవీ భారత్? ప్రత్యేక కథనం.

### బాలికలకు బస్సు, హాస్టల్ సౌకర్యం

వనపర్తిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఏడాది మొత్తం 905 మంది విద్యార్థులు చదువుకున్నారు. కానీ ప్రస్తుత సంవత్సరం ప్రవేశాల సంఖ్య వెయ్యి దాటింది. ఇందులోని పదవ తరగతిలో మొత్తం ఆరు సెక్షన్లు (ఆంగ్ల మాధ్యమం - 4, తెలుగు - 2) ఏర్పాటయ్యాయి. ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్స్? అందుబాటులో ఉన్నాయి. స్కూల్? నుంచి అక్కడికి వెళ్లడానికి బస్సు సౌకర్యం ఉంది. బడిలో డిజిటల్? బోధనా కొనసాగుతోంది. బాలికలకు హస్తకళలు, కరాటే, యోగా, చిత్రలేఖనం, కూచిపూడి నృత్యం వంటివి నేర్పిస్తున్నారు.

### ఇక్కడ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు

నిజామాబాద్ జిల్లాలోని మోపాల్ మండలం బోర్గాం(పి) జిల్లా పరిషత్ పాఠశాలలో గత సంవత్సరం 1,005 మంది విద్యార్థులు చదువుకున్నారు. ఇక్కడ ఒక్కో తరగతిలో 45 మందికి ప్రవేశం కల్పించారు. పోటీ కారణంగా ఈ సంవత్సరం అదనంగా మరో ఐదుగురికి ప్రవేశం కల్పిస్తున్నారు. 400 మంది తల్లిదండ్రులు మార్చిలోనే పేర్లు నమోదు చేయించుకున్నారు. వారిలో 200 మందికి అడ్మిషన్లు ఇచ్చారు. ఇక్కడ 40 మంది ఉపాధ్యాయులున్నారు. 'అటల్ టింకరింగ్? ల్యాబ్?' రూ.20 లక్షల నీతి అయోగ్ నిధులతో నిర్మించారు. కంప్యూటర్ విద్య, డ్రాయింగ్, ఒకేషనల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడే పని చేసిన గడ్డం గంగారెడ్డి, సత్యనారాయణరావు, నర్రా రామారావు వంటివారు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

### ఒలింపియాడ్? వంటి ప్రతిభా పరీక్షలకు సన్నద్ధం

సిద్దిపేట జిల్లాలోని ఇందిరానగర్ పాఠశాలలో ఈ సంవత్సరం 6, 8వ తరగతుల్లో 210 సీట్లకు 691 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల జరిగిన ప్రవేశ పరీక్షకు ఆదిలాబాద్, మంచిర్యాల వంటి జిల్లాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) కింద నాట్కో సంస్థ రూ.2 కోట్లు నిధులిచ్చింది. వాటితోనే అన్ని సదుపాయాలు సమకూర్చారు. ఉన్నత విద్య, ఉద్యోగ పరీక్షల్లో రాణించేలా ఒలింపియాడ్ వంటి ప్రతిభా పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు రాజప్రభాకర్ రెడ్డి తెలిపారు.

### 550 సీట్లు - 3,200 అప్లికేషన్స్?


నల్గొండ జిల్లాలోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్?రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 550 సీట్లు ఉన్నాయి. ఏప్రిల్ నుంచి దరఖాస్తులు మొదలవ్వగా 3,200 మంది అప్లై చేసుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.8 కోట్లు పెట్టి నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. పిల్లలు పుస్తక పఠనానికే పరిమితం కాకుండా 'ఆలోచించడం, అనుభూతి చెందడం, సృష్టించడం' విదేశాల్లో ఆదరణ పొందిన వాల్డోర్ఫ్ విద్యా విధానాన్ని టీచర్స్ అనుసరిస్తున్నారు.

### తన జీతంలో పది శాతం

కుమురం భీం జిల్లా కెరమెరి మండలం సావర్?ఖేడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా కడేర్ల రంగయ్య 2010లో చేరారు. ఈయన అదే ఊర్లో ఉంటూ తన కుమారుడిని సైతం అదే స్కూల్లో చదివిస్తున్నారు. ఆయన భార్య వీణ పిల్లలకు స్వచ్ఛందంగా పాఠాలు చెబుతున్నారు. రంగయ్య శిక్షణతో 110 మంది విద్యార్థులు గురుకులాలు, చుక్కా రామయ్య విద్యాలయం, నవోదయలో సీట్లు సంపాదించారు. ఇందుకోసం తన జీతంలో నుంచి పది శాతాన్ని అందజేస్తున్నారు. 2022లో ఆదిలాబాద్?కు బదిలీ అయినప్పటికీ గ్రామస్థులు అధికారులను ఒప్పించి రంగయ్య మాస్టారును మళ్లీ రప్పించుకున్నారు.

## దమ్ముంటే కేసీఆర్ ను టచ్ చేసి చూడు..

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి.



**టి మీడియా , జూన్ 19,నాగర్ కర్నూల్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిబీఆర్ఎస్ పార్టీని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలపై నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. దమ్ముంటే కేసీఆర్ ను టచ్ చేసి చూపించాలని సవాల్ విసిరారు. గురువారం స్థానికంగా బిఆర్ఎస్ పార్టీ నేతలతో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి పాల్గొని ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో కూలిపోయేది బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలు కాదని, కాంగ్రెస్ పార్టీ కుర్చీలేనని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టకుండా ప్రతిరోజూ కేసీఆర్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కి నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో మర్రి జనార్దన్ రెడ్డి ఈ విధంగా స్పందించారు. రైతులకు రైతుబంధు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు హామీ ఇచ్చిన పథకాల అమలుపై శ్రద్ధ చూపాలన్నారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ విమర్శలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ బలం, కేసీఆర్ నాయకత్వం గురించి తక్కువ అంచనా వేయొద్దని బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో తరచూ రాత్రి పూట ఫేస్ లైన్ లో మాట్లాడుతున్న తన గురువు చంద్రబాబును, లేదా సోనియా గాంధీని అడిగి తెలుసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని మర్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని, రాజకీయ కక్షసాధింపు చర్యలను విరమించుకోవాలన్నారు.



## నిరుపయోగంగా మరుగుదొడ్లు

- మహేందర్ నాయుడు

**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించి 8 నెలలు కావస్తున్న వాడుకలోకి రావడం లేదని బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బడికి నీ మహేందర్ నాయుడు ఆరోపించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక,ప్రభుత్వ ఆసుపత్రి మధ్యలో ఉన్న ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర ప్రజలకు ఉపయోగ పడెందుకు స్తానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సహకారంతో మండలంలోని నాయకులు సామూహిక మరుగుదొడ్లను నిర్మించారు.కట్టడాలు అయిపోయి 8 నెలలు అవుతున్నప్పటికీ కూడా అధికారులు సైతం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండటం పట్ల విధుల నిర్వహణలో ఏమాత్రం పర్యవేక్షణ ఉందో తెలుస్తుందన్నారు.ఇలా ఉంటే స్వచ్ఛ భారత్ మిషన్ కి మచ్చగా మిగులుతుందని అధికారులు ఎందుకు చెల్లించలేకపోతున్నారో గుర్తుకు రాదా అన్నారు. కేవలం కమిషన్ల పర్వం కోసమే మరుగుదొడ్లు నిర్మించారు అని విమర్శించారు.వెంటనే ఉపయోగంలోకి వచ్చేటట్లు అధికారులు చూడాలి డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కి అధికారులపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



## దళితుల పొలంలో వేసిన పైపులైను తొలగించాలి

- ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** దళితుల భూములలో దళితులకు ఎలాంటి సమాచారం లేకుండా వారి పొలంలో దౌర్జన్యంగా పైప్ లైన్ వేసిన సంఘటనకు ఖండించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వనపర్తి జిల్లా వనపర్తి మున్సిపాలిటీ కి చెందిన 12వ వార్డు రాజనగరం లో దళితుల భూములలో బీసీ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు దళితులకు ఎలాంటి సమాచారం తెలియ పరచకుండా వారి పొలం సర్వేనెంబర్ 65/ఆ లో పైపులైను వేయడం జరిగింది. అట్టి విషయాన్ని వార్డు దళిత సభ్యులు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.అట్టి విషయం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సమాచారం తెలిసింది. అందుకు కమిటీ సభ్యులు క్షేత్రపాలశీలనకు శుక్రవారం రోజున ఉదయం క్షేత్ర పరిశీలనలో పాల్గొని అక్కడ పరిస్థితిని వార్డు ప్రజల సమక్షంలో తెలుసుకోవడం జరిగింది.కమిటీ సభ్యులు మాదారి భోజరాజు మాట్లాడుతూ దళితుల భూములలో ఎలాంటి సమాచారం లేకుండా పైపులైను వేయడం చాలా బాధాకరమైన విషయమని అట్టి విషయాన్ని తీవ్రంగా ఖండించారు. పెద్ద మనుషుల సమక్షంలో ఇప్పటికే వేసిన పైప్ లైన్ సరైంది కాదని దాన్ని తిరిగి వేరే చోటికి మార్చాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ గొర్రెల కాపరి సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, అలాగే కౌన్సిలర్ భర్త నక్క రాజు, మాజీ కౌన్సిలర్ వంగూరు గోపాల్ వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వనమహోత్సవం

**టీ మీడియా, జూన్ 19 పెబ్బేరు :** పెబ్బేరు మండలంలోని తోమాలపల్లిలో వన మహోత్సవంలో బాగంగా గ్రామ సర్పంచ్ ఆశోక్ కుమార్ మాట్లాడుతుప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చని తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలపడం జరిగింది.ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటితే భవిష్యత్తు తరాలకుప్రాణవాయువును అందించినట్టే హరిత తెలంగాణ మనందరి లక్ష్యం మొక్కలు నాటుదాం ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారుఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎం పి వో రోజా గ్రామ సర్పంచ్ ఆశోక్ కుమార్ గ్రామ స్పెషల్ సెక్రటరీ నవీన్ కుమార్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయురాలు కీర్తి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ గ్రామ రైతులు కొన్నింటి రాముడు అడివి రాముడు కావలి గోవిందు మహిళ రైతులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.